మా అమ్మాయి ఇంటర్మీడియట్ చదివింది. కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులంటే చాలా ఆసక్తి. వీటితో డిగ్రీ చేస్తే ఉన్నత విద్యా, ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి?

- ఎన్.భాస్కర్

కెమిస్ట్రీ, బయాలజీలపై ఆసక్తి..

■ కెమిస్ట్రీ, బయాలజీలతో డిగ్రీ చేస్తే ఫార్మా కంపెనీల్లో, బయోటెక్ కంపెనీల్లో, ఆగ్రో ఆధారిత పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలుంటాయి. ఆసక్తి ఉంటే మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగం కూడా చేయవచ్చు. డిగ్రీలో బయో కెమిస్ట్రీ లాంటి సబ్జెక్ట్ చదివితే మెడికల్ డయాగ్నస్టిక్ కేంద్రాల్లోనూ ఉద్యోగ ప్రయత్నాలు చేయవచ్చు. దురదృష్టవశాత్తు పైన పేర్కొన్న అన్ని ఉద్యోగాల్లో ఆకర్షణీయ వేతనాలు పెద్దగా లేవు. బోధనపై ఆసక్తి ఉంటే డిగ్రీ తరువాత బీఈడీ చేసి బయొలాజికల్ సైన్సెస్ టీచర్‌గా స్థిరపడవచ్చు. మంచి వేతనం, మెరుగైన విద్యా, ఉద్యోగావకాశాలకోసం డిగ్రీతో చదువు ఆపేయకుండా, తనకు నచ్చిన సబ్జెక్టులో పీజీ చేయమని చెప్పండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

సైకాలజీ

సంస్థ: హ్యాపీమైండ్
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: జూన్ 16
అర్హతలు: సైకాలజీ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/bb7ff9

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: ఆండ్రాయిడర్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: జూన్ 16
అర్హతలు: కేన్వా, డిజిటల్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/37c48a

ఈ-మెయిల్ మార్కెటింగ్

సంస్థ: ర్యాంక్ యు హైయర్ మీడియా
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: జూన్ 16
అర్హతలు: ఈమెయిల్ మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/b884f1

హైదరాబాద్‌లో

లీగల్

సంస్థ: టెకొల్యూషన్ స్టైపెండ్: నెలకు రూ.15,000 దరఖాస్తు గడువు: జులై 7
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
internshala.com/i/32aae8

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: ట్రయోస్‌కో
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: జూన్ 16
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, కేన్వా నైపుణ్యాలు
internshala.com/i/9bdaec

జీఆర్ఈ.. ఇవి మారాయి!

పాట్టి పరీక్ష..

ఈ నూతన విధానంలో ముఖ్యంగా మాట్లాడుకోవాల్సింది తగ్గిన పరీక్షా సమయం గురించే అయినా.. అలా అని మునుపటిలా ఇది కాంప్రహెన్సివ్‌గా ఉండదనుకుంటే పొరపాటే. టెస్ట్ మరింత ఫోకస్డ్‌గా ఉండేలా అవసరమైన మార్పులు చేస్తూ మరింత పదునైన పరీక్షగా దీన్ని మార్చారు. ప్రశ్నలు తగ్గిస్తూ సమయం కూడా తగ్గించడం వల్ల సగటున ఒక ప్రశ్నకు దొరికే సమయంలో పెద్దగా మార్పులేదు. దీనివల్ల విద్యార్థి వేగం, కచ్చితత్వం ప్రభావితం కాకుండా ఉంటుంది. ఈ కొత్త తరహా పరీక్షను కూడా విద్యార్థి సెంటర్‌లోనూ ఇంటి వద్దా ఎక్కడైనా రాయవచ్చు. ప్రఖ్యాత విద్యాసంస్థల అడ్మిషన్లు, స్కాలర్‌షిప్ అవకాశాలను ప్రభావితం చేయగలిగే ఈ పరీక్ష నాణ్యతను ఏమాత్రం దెబ్బతీయకుండా ఈ మార్పులు చేశారు.

జీఆర్ఈ.. ఏటా లక్ష మందికిపైగా విద్యార్థులు ఈ పరీక్షను రాస్తుంటారు. తమ ఉన్నత విద్య కలను సాకారం చేసుకునేందుకు పోటీ పడుతుంటారు. ఇంతకాలం దాదాపు నాలుగు గంటలుగా ఉన్న ఈ పరీక్షను ఇప్పుడు కేవలం రెండు గంటలకు కుదించారు. అంతేకాదు, దీనికి సంబంధించి ఇంకా ముఖ్యమైన మార్పులు జరిగాయి. విద్యార్థులు వీటిని గమనించి తగిన విధంగా తమ వ్యూహాన్ని మార్చుకుంటే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుంది.

గ్రాడ్యుయేట్ రికార్డ్ ఎగ్జామినేషన్ (జీఆర్ఈ)లో ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్ (ఈటీఎస్) ముఖ్యమైన మార్పులను ప్రకటించింది. సెప్టెంబర్ 22, 2023 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి. పరీక్షను బాగా కుదించి గ్రాడ్యుయేట్, బిజినెస్, లా స్కూల్ అడ్మిషన్లలో మరింత ప్రభావవంతంగా పనిచేసేలా చేయనున్నారు.

● ఈ ఆదేశాల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది పరీక్షా సమయం గురించి. నాలుగు గంటలపాటు జరిగే పరీక్షను కాస్తా 2 గంటలకు తగ్గించారు. అయితే వెర్బల్ రీజనింగ్, క్వాంటిటేటివ్ రీజనింగ్, క్రిటికల్ థింకింగ్, అనలిటికల్ రైటింగ్ స్కిల్స్ వంటి విభాగాలేవీ మారలేదు. కానీ వీటిలో అడిగే ప్రశ్నల సంఖ్య, వాటికి సమాధానాలు రాసేందుకు ఇచ్చే గడువు తగ్గింది. అలాగే అన్‌స్కోర్డ్ సెక్షన్, షెడ్యూల్డ్ బ్రేక్‌ను పూర్తిగా తీసివేశారు. అంతేకాకుండా గతంలో జీఆర్ఈ స్కోరు వచ్చేందుకు 10 నుంచి 15 రోజులు పట్టేది. కానీ ఇప్పుడు ఈ సమయం తగ్గింది.

కొత్త పద్ధతి

టైం ఈజ్ ఎఫ్రీథింగ్ అని నమ్మే ఈరోజుల్లో... జీఆర్ఈలో చేసిన మార్పులు ఆహ్వానించదగ్గవని చెప్పవచ్చు. మారుతున్న అభ్యర్థుల అవసరాలకు అనుగుణంగా ఈ అప్‌డేట్ జరిగింది. సమయాన్ని తగ్గించడం ద్వారా మరింత సూటిగా ప్రశ్నలు ఉండటంతోపాటు ఫలితాలు కూడా వేగంగా వస్తాయి. ఈ మార్పులను గతంలో పరీక్ష రాసిన అభ్యర్థులు, నిపుణుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా నిర్ణయించారు. అభ్యర్థిని కచ్చితమైన అంచనా వేస్తూనే పరీక్షాప్రక్రియను సులభతరం చేయడం దీని ఉద్దేశం. ఇందులో భాగంగా అనలిటికల్ రైటింగ్ సెక్షన్‌లో 'అనలైజ్ ఏన్ ఆర్గ్యుమెంట్' సెక్షన్‌ను పరిహరించారు. అలాగే ఇతర విభాగాల్లో ప్రశ్నల సంఖ్య తగ్గింది.

ఫలితాలు వేగవంతం

పరీక్షా పద్ధతిలో మార్పులతోపాటు ఫలితాలను కూడా వేగవంతం చేయనున్నారు. కేవలం 8 నుంచి 10 రోజుల్లో స్కోర్లు రావడం వల్ల అభ్యర్థులు తమ దరఖాస్తులను వేగంగా పంపించుకునే వీలుంటుంది. కాలేజీల డెడ్‌లైన్స్ వల్ల ఇబ్బంది పడే అవకాశం ఉండదు.

సన్నద్ధత

ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుంచి నూతన పద్ధతిలో పరీక్ష రాసేందుకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. అధికారిక వెబ్‌సైట్ నుంచి కొత్త పద్ధతికి సంబంధించి ప్రిపరేషన్ రిసోర్సులు, సాధన టెస్టులు తీసుకోవచ్చు. చాలావరకూ పాత పద్ధతిలోనే ప్రశ్నలు ఉండటం వల్ల ఇదివరకటి మెటీరియల్స్ కూడా ఉపయోగించవచ్చు. చెల్లించాల్సిన ఫీజులోనూ, స్కోర్ స్కేల్స్‌లోనూ ఎలాంటి మార్పూ లేదు.

మార్పులిలా...	ప్రస్తుత జీఆర్ఈ ప్రశ్నల తీరు	ప్రస్తుత జీఆర్ఈ పరీక్షా సమయం	నూతన జీఆర్ఈ ప్రశ్నల తీరు	నూతన జీఆర్ఈ పరీక్షా సమయం
అనలిటికల్ రైటింగ్	2 వ్యాసరూప ప్రశ్నలు	60 నిమిషాలు	1 వ్యాసరూప ప్రశ్న	30 నిమిషాలు
క్వాంటిటేటివ్ రీజనింగ్	40 ప్రశ్నలు	70 నిమిషాలు (ఒక ప్రశ్నకు 1ని.45సెకన్లు)	27 ప్రశ్నలు	47 నిమిషాలు (ఒక ప్రశ్నకు 1ని.44 సెకన్లు)
వెర్బల్ రీజనింగ్	40 ప్రశ్నలు	60 నిమిషాలు (ఒక ప్రశ్నకు 1ని.30 సెకన్లు)	27 ప్రశ్నలు	41 నిమిషాలు (ఒక ప్రశ్నకు 1ని.31 సెకన్లు)
అన్‌స్కోర్డ్ సెక్షన్	ఉంటుంది	ఉంటుంది	ఉండదు	ఉండదు
షెడ్యూల్డ్ బ్రేక్		10 నిమిషాలు		లేదు
మొత్తం		3 గం. 45 ని.		1 గం. 58 ని.

● ప్రస్తుత ఫార్మాట్‌లో పరీక్ష రెండో గంట తర్వాత గడియారం ఆగాక ఒక షెడ్యూల్డ్ బ్రేక్ ఉంటుంది. అయితే కొత్త ఫార్మాట్‌లో ఇటువంటిదేమీ లేదు. అయితే విద్యార్థులు అన్‌షెడ్యూల్డ్ బ్రేక్ తీసుకునే అవకాశం ఉంది. కానీ ఆ సమయంలో గడియారం ఆగాలంటే డిజేబిలిటీ లేదా ఇతర అనారోగ్య కారణాలతో ముందే అనుమతి తీసుకుని ఉండాలి. ఇంట్లో పరీక్ష రాసేవారికి ఈ బ్రేక్ తీసుకునే అవకాశం ఉండదు.

సూటిగా...

జీఆర్ఈని మరింత సూటిగా మార్చడంలో ఈ మార్పులది ముఖ్యపాత్ర అని చెప్పవచ్చు. పరీక్షాసమయాన్ని తగ్గించి వేగంగా స్కోర్లు ఇవ్వడంతో ఇది మరింత యూజర్ ఫ్రెండ్లీగా మారుతుంది. మారుతున్న విద్యారంగానికి తగినట్టుగా ఇది కూడా అప్‌డేట్ అయ్యింది. ఇక భవిష్యత్తులో ఎటువంటి మార్పులు చోటుచేసుకుంటాయో వేచిచూడాలి.

- ప్రభాకర్ ఆలపాటి
ఫౌండర్, డైరెక్టర్
గ్లోబల్ ట్రీ

నలుగురిలోనూ ఉన్నప్పుడు ఎలా ఉండాలో చిన్నప్పటి నుంచి నేర్చుకుంటూనే ఉంటాం. కానీ మధ్యలో వచ్చిన సోషల్‌మీడియాలో మాత్రం ఎలా ఉండాలో తల్లిదండ్రులు నేర్పగలిగే పరిస్థితి లేదు. మనకు మనంగా నేర్చుకునే క్రమంలో చిన్నచిన్న పొరపాట్లు. అవి సరిదిద్దుకునే స్థాయిలోవైతే పర్వాలేదు. కానీ అంతకంటే పెద్దవైతే మన ఉన్నతవిద్య, ఉద్యోగావకాశాలను తీవ్రంగా ప్రభావితం చేయగలవు. అందుకే విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ ఆన్‌లైన్ ప్రొఫైల్స్, పోస్టుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల జరిగిన ఘటనలు ఇదే విషయాన్ని మరోసారి రుజువు చేస్తున్నాయి.

ఆన్‌లైన్‌లో.. ఎలా ఉంటున్నారు?

ఉద్యోగాలు ఆశించేవారు తామేంటో పూర్తిగా కంపెనీకి చెప్పేయాల్సిన అవసరం లేదు. వ్యక్తిగత అభిప్రాయాలు వేరు, ఉద్యోగ జీవితం వేరు. మన అభిప్రాయాలను అందరికీ తెలియజేయాలని, వాటితో వారు ఏకీభవించాలని అనుకోవడం అనవసరం. రెంటినీ కలిపి చూస్తూ చక్కటి అవకాశాలు కోల్పోకూడదు. ఉద్యోగంలో ఎంత ఏకాగ్రత, సమయస్ఫూర్తి, కచ్చితత్వంతో ఉంటామనేదే కీలకం. సంస్థల పాలసీలను ఎలా పాటిస్తున్నామనేదే ముఖ్యం. అంతకుమించి పూర్తిగా తెరిచిన పుస్తకంలా ఎవ్వరికీ కనిపించకపోవడమే మంచిది. అది లేనిపోని సమస్యలను తెచ్చిపెడుతుంది.

అనవసరమైన విషయాల జోలికి వెళ్లడం, వివాదాస్పదమైనవి, రాజకీయపరమైన కోణాలు, సున్నిత సామాజిక అంశాలు, ఫ్యాన్ వార్స్.. ఇటువంటి వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఈరోజుల్లో ఏది ఎందుకు వైరల్ అవుతుందో, ఏది ఎలా మలుపు తిరుగుతుందో, అసలు ఏది నిజమో ఏది అబద్ధమో తెలియని పరిస్థితి. అలాంటప్పుడు ఇటువంటి అంశాలపై అభిప్రాయాలు, కామెంట్లు బయటపెట్టడం కోరి ఇబ్బందుల్లో పడినట్టే అవుతుంది. మనలాగే ఇతరులకూ బలమైన భావనలు ఉంటాయనే విషయం గమనించాలి. అవి దెబ్బతినే అవకాశం ఉన్నప్పుడు అటువంటి సందర్భాలకు దూరంగా ఉండటమే మేలు.

ఒక్క ఆన్‌లైన్ పోస్టుతో ఉద్యోగం పోయిన ఘటన ఐటీ కంపెనీల ఉద్యోగులను షాక్‌కు గురిచేసింది. ఇటీవల ఓ ప్రముఖ కంపెనీ ఉద్యోగి ఒకరు తన సోషల్ మీడియా ఖాతాలో హిట్లర్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేశారు. అవి వైరల్ అయ్యి పెద్దయెత్తున దుమారం చెలరేగడంతో తర్వాత తొలగించారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆ పోస్టు స్క్రీన్‌షాట్లను కంపెనీ ఖాతాకు జతచేస్తూ నెటిజన్లు విమర్శలు గుప్పించడం మొదలుపెట్టారు. 'కోట్ల మంది ఊచకోతకు కారకుడైన హిట్లర్ వంటి నియంతలను వెనకేసుకొచ్చే గొప్ప మేధావులు మీ వద్ద పనిచేస్తున్నారంటూ కంపెనీని తప్పుపట్టడంతో.. సంస్థ ఆ ఉద్యోగిని తక్షణం విధుల నుంచి తొలగించింది.

ఇదేకాదు.. గతంలోనూ ఇటువంటి సంఘటనలు జరిగాయి. సోషల్ మీడియాను సరిగ్గా ఉపయోగించుకుంటే అది ఎన్నో మంచి మంచి అవకాశాలకు వేదికవుతుంది. అలాకాదని నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే లేనిపోని ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. అందుకే ఈ అంశంలో ఎలా నడుచుకోవాలనే విషయమై నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

■ ఒక సర్వే ప్రకారం ప్రతి నాలుగు సంస్థల్లోనూ మూడు తమ వద్దకు ఇంటర్వ్యూలకు వచ్చిన ఉద్యోగార్థిని ఎంపిక చేసుకునే ముందు కచ్చితంగా అతడి/ఆమె ఆన్‌లైన్ ప్రొఫైల్స్‌ను చెక్ చేస్తున్నాయి. ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాలు కూడా ఇదేబాట పట్టాయి. అందులో దొరికే సమాచారాన్ని బట్టి వారి వ్యక్తిత్వాన్ని అంచనా వేస్తున్నాయి. అందువల్ల ఎదుటివారు మనల్ని ఎలా జడ్జ్ చేస్తారనే అంశం మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని గుర్తించాలి.

ఎన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్ అందుబాటులో ఉన్నాయో అన్నింటిలోనూ మనకు ఖాతాలు ఉండాల్సిన అవసరం లేదు. ముఖ్యమైన వాటిలో అప్‌డేటెడ్‌గా ఉంటే చాలు. వాటిని తరచూ వాడుతున్నట్లుగా కనిపించాలి. కుదిరితే ఉద్యోగ, వ్యక్తిగత అవసరాలకు విడివిడిగా రెండు మెయిల్ ఐడీలు, సోషల్‌మీడియా ఖాతాలు ఉండాలి. ఎక్కడ స్నేహితులను అక్కడికే పరిమితం చేయడం ద్వారా అక్కర్లేని అంశాలు ఇతరులకు చేరే వీలుండదు.

ఎందుకు ఇదంతా అనుకుని మొత్తంగా సోషల్‌మీడియాకు దూరంగా ఉండటం కూడా సరికాదు. కెరియర్ ఆరంభంలో ప్రొఫెషనల్ నెట్‌వర్క్ ఉండటం చాలా అవసరం. అదే సమయంలో పేరుకు తగినట్టుగా ప్రొఫెషనల్‌గానే ఉండాలి. ఇది ఏ ఉద్యోగానికైనా హుందాతనం అదనపు అందం తెచ్చిపెడుతుంది. మనం ఖాతాల్లో రాసే పోస్టులు, అప్‌లోడ్ చేసే ఫొటోలు, చెప్పే వివరాలు.. అన్నీ దానికి తగినట్టుగానే ఉండాలి. బయట బెస్ట్ ఫ్రెండ్స్‌తో ఉన్నట్టుగా అక్కడ ఉండాల్సిన పనిలేదు.

కంపెనీలు ఇచ్చే ఆఫర్ లెటర్స్‌లోనూ, ఎంప్లాయిమెంట్ కాంట్రాక్ట్స్‌లోనూ సోషల్ మీడియా, ఈ-మెయిల్, ఎలక్ట్రానిక్ డేటా, ఆన్‌లైన్ కమ్యూనికేషన్స్.. వంటి విభాగాల్లో వాటి పాలసీలను రాస్తుంటాయి. ఆ నిబంధనలను పూర్తిగా చదివి అర్థం చేసుకుంటే సాధారణంగా సంస్థలు మన నుంచి ఏం ఆశిస్తున్నాయనే విషయం అర్థమవుతుంది. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో ఎలా ఉండాలని కోరుకుంటున్నాయో తెలుసుకోవడం అవసరం.

ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నప్పుడు ఆన్‌లైన్ ఖాతాలకు వెరైటీ ముద్దుపేర్లు వంటివి కాకుండా అసలు పేర్లనే ఉపయోగించాలి. బయోలో సూటిగా, స్పష్టంగా మన గురించి చెప్పాలి. చూడగానే మంచి అభిప్రాయం కలిగే కంటెంట్‌కు మాత్రమే అక్కడ చోటివ్వాలి. స్నేహపూర్వకమైన చిరునవ్వుతో, ఆహ్లాదకరమైన దుస్తుల్లో ఉన్న ప్రొఫైల్ ఫొటోలే వాడాలి. వీలైనంత పాజిటివ్‌గా కనిపించాలి.

చాలా సంస్థలు తమ ఉద్యోగ ప్రకటనలను తెలియజేసేందుకు ప్రొఫెషనల్ ఖాతాలను కలిగి ఉంటాయి. వాటిని ఫాలో అవ్వడం ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవడమే కాదు... మన ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో గ్రహించే వీలుంటుంది. చేరాలనుకునే కంపెనీల్లో ఇప్పటికే పనిచేస్తున్న ఉద్యోగులు, వాటికి సంబంధించిన వ్యక్తులను ఫాలో అవ్వడం ద్వారా అక్కడ ఎటువంటి వాతావరణం ఉంటుందో గమనించే వీలు చిక్కుతుంది. అప్పుడు దానికి తగినట్టుగా మనం కూడా నేర్చుకోవచ్చు, మారవచ్చు.

సోషల్ మీడియాలో ఏం పోస్ట్ చేస్తాం అనేది మన నిర్ణయం కావొచ్చు. కానీ అవతలి వ్యక్తులు దాన్ని ఎలా తీసుకుంటారనేది మాత్రం కచ్చితంగా మన చేతుల్లో ఉండదు. అందువల్ల ఏం చేసినా పోస్ట్ చేసే ముందు ఒకసారి ఆగి ఆలోచించడం, సరిచూసుకోవడం మంచిది.

కార్పొరేట్ కంపెనీలు దేన్నయినా తమ వ్యాపార కోణంలోనే ఆలోచిస్తాయి. రెప్యుటేషన్ కలిగి ఉండేవారు, వివాదరహితులనే కోరుకుంటాయి. తమ ఉద్యోగుల ద్వారా తమ వ్యాపారాలకు, బ్రాండ్ ఇమేజ్‌కు ఎటువంటి హానీ జరగకూడదనే అనుకుంటాయి. దానికి తగినట్టు మనం ప్రవర్తించాలి. అందుకే ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి.

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

ఎన్ఎల్ఎస్ఐయూలో లా కోర్సులు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయూ) ఆన్‌లైన్ అండ్ హైబ్రిడ్ మోడ్ ద్వారా కింది ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబీఎల్): రెండేళ్లు
2. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా: ఒక సంవత్సరం
ఎ) హ్యూమన్ రైట్స్ లా
బి) మెడికల్ లా అండ్ ఎథిక్స్
సి) ఎన్విరాన్‌మెంటల్ లా
డి) ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా
ఇ) ఫైల్డ్ రైట్స్ లా
ఎఫ్) కన్స్యూమర్ లా అండ్ ప్రాక్టీస్
జి) సైబర్ లా అండ్ సైబర్ ఫోరెన్సిక్స్
అర్హత: గ్రాడ్యుయేట్ డిగ్రీ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ : 31-07-2023.
వెబ్‌సైట్: https://pace.nls.ac.in/

నిట్ రవుర్కెలాలో ఎంప

రవుర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఎంఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
ఎంఏ (డెవలప్‌మెంట్ స్టడీస్): 39 సీట్లు
అర్హత: 50 శాతం మార్కులతో బీటెక్/బీఏ/బీఎస్సీ/బీకాం
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటరాక్షన్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.500.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30.06.2023.
రాత పరీక్ష, ఇంటర్వ్యూ, కౌన్సెలింగ్ తేదీలు: 12, 13.06.2023.
వెబ్‌సైట్: https://nitrkl.ac.in/

ట్రిపుల్ ఐటీలో ఎగ్జిక్యూటివ్ ఎంటెక్

పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రం కల్యాణిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్ ఎంటెక్ ప్రోగ్రామ్ (జులై 2023)లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
స్పెషలైజేషన్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్.
సీట్లు: 30.
అర్హత: బీఈ/బీటెక్/ఎంఎస్సీ/ ఎంఎస్ (సీఎస్, ఐటీఐ, ఈసీఈ, ఈఈ)/ ఎంసీఏ.
ఎంపిక: రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు రుసుము:** రూ.500.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 16-06-2023. **హార్డ్‌కాపీ దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ:** 23-06-2023.
రాత పరీక్ష/ ఇంటర్వ్యూ: 07-07-2023.
ఎంపికైన అభ్యర్థుల ప్రకటన: 10-07-2023.
వెబ్‌సైట్: https://iiitkalyani.ac.in/index.php

అప్రెంటిస్

సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్‌లో ...

ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలోని సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (సీసీఎల్) ట్రేడ్, ఫ్రెషర్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
★ ట్రేడ్ అప్రెంటిస్: 536
★ ఫ్రెషర్ అప్రెంటిస్: 72
మొత్తం ఖాళీలు: 608
ట్రేడులు: ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, మెషినిస్ట్, టర్నర్, వైర్‌మ్యాన్, సర్వేయర్, వెల్డర్ తదితరాలు.
అర్హత: ట్రేడును అనుసరించి మెట్రిక్యులేషన్, ఐటీఐ, సంబంధిత విభాగంలో డిగ్రీ. **వయసు:** 19-04-2023 నాటికి ట్రేడ్ అప్రెంటిస్‌కు 18-27 ఏళ్లు, ఫ్రెషర్ అప్రెంటిస్‌కు 18-22 ఏళ్ల మధ్య ఉండాలి. **నెలవారీ స్టైపెండ్:** ట్రేడును అనుసరించి రూ.6000 - రూ.9000.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 18-06-2023.
వెబ్‌సైట్: https://www.centralcoal-fields.in/ind/index_h.php

తిరువనంతపురంలో 30 జనరల్ అప్రెంటిస్‌లు

తిరువనంతపురంలోని శ్రీ చిత్ర తిరుణాల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ (ఎస్‌సీటీఐఎంఎస్‌టీ) 30 జనరల్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ. **వయసు:** 01.05.2023 నాటికి 35 సంవత్సరాలు మించకూడదు.
నెలవారీ స్టైపెండ్: రూ.9000.
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 08.6.2023. **అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ తేదీలు:** 9.6.2023 నుంచి 12.6.2023 వరకు. **రాత పరీక్ష:** 13.6.2023.
సర్టిఫికెట్ వెరిఫికేషన్: 14.6.2023, 15.6.2023.
వెబ్‌సైట్: https://www.sctimst.ac.in/